




Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక






సోమవారం 15- 12- 2025 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక :194 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## రంగంలోకి కేసీఆర్..

### ఈ నెల 19 బీఆర్ఎస్ఎల్పీ సమావేశం




## పంచాయతీ ఎన్నికల వేళ బిగ్ ట్విస్ట్..

### సెల్ టవర్ ఎక్కిన సర్పంచ్ అభ్యర్థి




## రంగయ్యపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అవకతవకలు..

### రీ కౌంటింగ్ జరపకుండానే విజేతల ప్రకటన



## పొగమంచు కారణంగా కాలువలో పడిన కారు..

### ఉపాధ్యాయ దంపతులు మృతి



## ప్రయాణీకులకు రైల్వే గుడ్ న్యూస్..

### సంక్రాంతికి భారీగా ప్రత్యేక రైళ్లు



## ఆ భూమిని బదిలీ చేయొద్దు



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్‌లోని 859, 860 సర్వే నంబర్లలోని విలువైన 4 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు బదిలీ చేయరాదని హైకోర్టు ప్రభుత్వానికి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## అగ్నిప్రమాద ఘటనలో మూడేళ్ల బాలుడు మృతి..



## తెల్లారితే పోలింగ్.. సర్పంచ్ అభ్యర్థి భర్త అదృశ్యం.. పోలింగ్ చివర్లో ప్రత్యక్షం



సర్పంచ్ ఎన్నికల్లో చిత్ర విచిత్రమైన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఓట్ల కోసం అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలో మెదక్ జిల్లా చేగుంట మండలం గొల్లపల్లిలో జరిగిన ఘటన స్థానికంగా హైడ్రామా క్రియేట్ చేసింది. ఈ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న చెర్యాల సబిత భర్త జనార్ధన్ రెడ్డి అదృశ్యం కావడం గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. తెల్లారితే ఎన్నికలు జరుగుతాయనగా అభ్యర్థి భర్త కనిపించకపోవడంతో ఆయన ఏమైపోయారనే టెన్షన్ సర్వత్రా నెలకొంది. ఈ ఘటనపై ఫిర్యాదు రావడంతో పోలీసులు జనార్ధన్ రెడ్డి ఆచూకి కనిపెట్టేందుకు రంగంలోకి దిగారు. డ్రోన్ల సహాయంతో గ్రామం పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఈ క్రమంలో ఇవాళ ఉదయం గ్రామంలోని వరిపొలాల్లో జనార్ధన్ రెడ్డి ఆచూకీని కనిపెట్టి గ్రామంలో తీసుకువచ్చారు.

ఓట్ల కోసమే ఇదంతా డ్రామా: అయితే తన భర్త చనిపోయాడనే సానుభూతితో ఓట్లు దండుకోవాలనే పథకంతోనే సబితా, ఆమె భర్త ఇలా చేశారని సబిత ప్రత్యర్థులు ఆరోపించారు. తన భర్తను చంపేశారని అందువల్ల మీరంతా తనను గెలిపించాలని సబిత ఇవాళ ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించిందని దీంతో ఓటర్లు సానుభూతితో వన్ సైడ్ గా ఆమెకే ఓటు వేశారని ఆరోపించారు.

## బాండీ బీచ్‌లో పర్యాటకులపై దుండగులు కాల్పులు..

### 10 మంది దుర్మరణం



ఆస్ట్రేలియా లో ఘోరం జరిగింది. పర్యాటకులే లక్ష్యంగా ఇద్దరు దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో 10 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. వెంటనే స్పందించిన పోలీసులు దుండగులపై కాల్పులు జరపడంతో ఒకడు హతమయ్యాడు. మరో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. సిడ్నీ నగరం లోని ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండీ బీచ్ లో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు (అక్కడి కాలమానం ప్రకారం) ఈ కాల్పులు జరిగాయి.

ఆదివారం సాయంత్రం పర్యాటకులంతా ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ఇద్దరు సాయుధులు ప్రవేశించారు. పర్యాటకులే లక్ష్యంగా ఒక్కసారిగా కాల్పులకు పాల్పడ్డారు. దాంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. పది మంది తూటాలు తగిలి ప్రాణాలు విడిచారు. నల్లటి ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు షాట్‌గన్స్‌తో సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షుల చెబుతున్నారు.

## ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఎస్ఐఆర్.. బ్యాక్‌డోర్‌గా వాడుకోవాలని బీజేపీ కుటిల ప్రయత్నాలు: అఖిలేశ్‌యాదవ్



అక్రమ మార్గాల్లో ఎన్నికల్లో గెలవడం కోసం బీజేపీ గతంలో నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ని తెచ్చిందని, దానికి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో ఇప్పుడు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను అమలు చేస్తున్నదని ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో శనివారం సమాజ్‌వాదీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విజన్ ఇండియా ఏఐ సమ్మిట్'లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.. రాజకీయాలు అంటే విజన్ అని డివిజన్ కాదని బీజేపీకి చురకలు అంటించారు.

బీజేపీ కోసమే ఎలక్షన్ కమిషన్ ఓట్లను తొలగిస్తున్నదని ఆరోపించారు. ఓటర్ల సంఖ్యను పెద్ద ఎత్తున పెంచాల్సిన ఈసీ బీజేపీ కోసం ఉన్నవారిని తొలగించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్‌తో ఒక్క యూపీలోనే మూడు కోట్ల ఓట్లు తొలగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. టెక్నాలజీని వినియోగించుకుని ప్రజల్లో బీజేపీ వైషమ్యాలు సృష్టిస్తున్నదని మండిపడ్డారు. సాంకేతికతను దుర్వినియోగం చేసి బీజేపీ యూపీలో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుందని నిప్పులు చెరిగారు. సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతుండటంతో ఆధార్‌ను నకిలీ చేసే చాన్స్ ఉన్నదని, డెబిట్, క్రెడిట్ కార్డులను నకిలీ చేసే అవకాశం లేదని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం ఆధార్ నకిలీ కాకుండా ఉండేందుకు కొత్తగా ఆధార్ మెటల్ కార్డులను ప్రత్యేకంగా రూపొందించాలని సూచించారు. ఓటరు లిస్టుతో ఆధార్ కార్డును ఎందుకు అనుసంధానం చేయడం లేదో కేంద్రం చెప్పాలని డిమాండ్ చేశారు.

సమానత్వం, సామాజిక పరివర్తనకు ఏఐని వినియోగించాలి

అన్ని రంగాలపై కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావం చూపుతున్నదని.. వ్యవసాయం, ఆరోగ్యరంగం, ట్రాఫిక్ సమస్య, విద్యుత్తు, వాటర్ మేనేజ్మెంట్, ఎయిర్ క్వాలిటీ, సహా మౌలిక వసతుల్లో ఉన్న సవాళ్లను అధిగమించేందుకు ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని అఖిలేశ్‌యాదవ్ సూచించారు.

## నేను కేబినెట్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు..

### ఎట్టకేలకు తేల్చేసిన టీపీసీసీ చీఫ్



రాష్ట్రంలో మంత్రివర్గ ప్రక్షాళన విషయంలో పార్టీ అధిష్టానానిదే తుది నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ఆదివారం ఆయన ఢిల్లీ లోని రామ్‌లీలా మైదాన్‌లో ఏఐసీసీ ఆధ్వర్యంలో 'ఓట్ చోరీ'కి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రంలో స్వయంప్రతిపత్తి గల సంస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ను జేబు సంస్థగా మార్చేసిందని ఫైర్ అయ్యారు. 'ఓట్ చోరీ' విషయంలో కేంద్రానికి సెగ తగలాలనే ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సిడ్నీలో పహల్గామ్ తరహా ఉగ్రదాడి.. 10కి చేరిన మృతుల సంఖ్య



## పంచాయతీ ఎన్నికల వేళ షాకింగ్ ఘటన..

### అభ్యర్థుల గుర్తులతో క్షుద్ర పూజలు




గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థులు ఏమాత్రం ఖర్చుకు వెనుకాడటం లేదు. సుక్కా, ముక్కతో ఓటర్లకు నిత్యం విందులు ఇస్తున్నారు. అదేవిధంగా ఓటింగ్‌కు ముందు రోజుల్లో డబ్బుతో పాటు చికెన్ పంచుతూ హల్‌చల్ చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఓడిన సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లకు పంచిన డబ్బులను ఇంటింటికీ తిరిగి వసూళ్లు చేస్తున్నారు.



# ఓటు ధర ఆకాశమే హద్దు..

## గ్రామస్థాయిలో కార్పొరేట్ ఎన్నికలు!

- సర్పంచ్ కుర్చీ కోసం రూ.17 కోట్ల ఖర్చు - సంగారెడ్డిలో సంచలనం
- ఓటుకు రూ.40 వేలు.. మూడు విడతలుగా పంపిణీ
- డబ్బుతో పాటు వెండి, బంగారం, ఖరీదైన మద్యం పంచకం
- 780 ఇళ్ల గ్రామంలో మద్యం కోసమే రూ.4 కోట్లు ఖర్చు!
- ఎన్నికల ప్రచార భోజనాలకే కోటి దాటిన వ్యయం
- రంగారెడ్డి జిల్లాలోనూ జోరుగా ధన ప్రవాహం
- ఓటర్లను కట్టిపడేసిన నోట్ల రాజకీయాలు.. అధికారులు అశక్తులు

మిగతాది 2 లో

తెలంగాణలో రెండో విడత పంచాయతీ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పూర్తి అయింది. ఇక చివరి విడత ఈనెల 17వ తేదీన జరగనుంది. ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా మద్యం, డబ్బు సరఫరా జరుగుతోంది. ఎన్నికల అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా.. ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలను మాత్రం అడ్డుకోలేక పోతున్నారు. ఇంటింటికీ వెళ్లి డబ్బు, మద్యం సరఫరా చేస్తూ.. సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు.. ఓటర్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు మరింత ముమ్మరం చేస్తున్నారు. ఇక పోలింగ్‌కు ముందు రోజు.. భారీగా డబ్బులు చేతులు మారుతున్నాయి.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం



# ఓటు ధర ఆకాశమే హద్దు.. గ్రామస్థాయిలో కార్పొరేట్ ఎన్నికలు!

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే తాజాగా రెండో విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓ సర్పంచ్ అభ్యర్థి.. ఏకంగా రూ.17 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఓటుకు రూ.40 వేల చొప్పున పంచినట్లు తెలుస్తోంది.

సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పటాన్‌చెరు మండలానికి చెందిన ఓ గ్రామంలో.. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గెలిచిన ఓ సర్పంచ్ అభ్యర్థి.. గెలిచేందుకు రూ.17 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు వార్తలు రావడం పెను సంచలనంగా మారింది. ఆ అభ్యర్థి.. గ్రామంలోని ఓటర్లందరికీ.. మూడు విడతల్లో డబ్బులు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. ఇలా మూడు సార్లు కలిపి.. ఒక్కో ఓటరుకు రూ.40 వేల చొప్పున ఇచ్చినట్లు సమాచారం.

డబ్బు మాత్రమే కాకుండా వెండి, బంగారం, మద్యం కూడా పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. కొందరు మహిళ ఓటర్లకు వెండి గ్లాసులు, చిన్న చిన్న బంగారు నగలను కూడా పంపిణీ చేసినట్లు సమాచారం. ఆ గ్రామంలో మొత్తం 780 ఇళ్లు ఉండగా.. అక్కడి ఓటర్లకు ఖరీదైన మద్యం పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. కేవలం మద్యం కోసమే రూ.4 కోట్లు ఖర్చు చేసినట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. 8 రోజుల ఎన్నికల ప్రచారంలో.. కేవలం భోజనాల ఖర్చే రూ. కోటి దాటినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.

మరోవైపు.. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్న రంగారెడ్డి జిల్లాలోనూ ధన ప్రవాహం జోరుగా సాగినట్లు తెలుస్తోంది. పలు మేజర్ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసిన అభ్యర్థులు సగటున రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు ఖర్చు పెట్టినట్లు సమాచారం. చేవెళ్ల డివిజన్‌లోని చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల్లో తక్కువలో తక్కువగా ఒక్కో ఓటుకు.. రూ.3 వేల నుంచి అత్యధికంగా.. రూ.15 వేల వరకు ఇచ్చినట్లు తెలుస్తోంది.

# ఓట్ చోరీపై మరోసారి రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు




లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'ఓట్ చోర్-గద్దీ చోడ్' పేరుతో ఢిల్లీ రామ్ లీలా మైదానంలో ఆదివారంకాంగ్రెస్ పార్టీ మహా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల సీఎంలు, పార్టీ ఎంపీలు, ముఖ్య నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం 'ఓటు చోరీ'కి పాల్పడిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.

ఎన్నికల సమయంలో రూ. 10 వేలు పంపిణీ చేశారని ఆరోపించిన రాహుల్ గాంధీ, ఇది భారత రాజ్యాంగంపై జరిగిన అతిపెద్ద దాడి అని అభివర్ణించారు. ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కై పనిచేస్తోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చట్టాన్ని మార్చి ఎన్నికల కమిషనర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండేందుకు వీలు కల్పించారని ఆయన ఆరోపించారు. ఒకే ఇంట్లో 500-600 మంది ఓటర్లు ఉండటం, యూపీ నాయకులు హర్యానాలో ఓటు వేయడం, ఓటర్ల జాబితాలో బ్రెజిలియన్ మహిళ ఉండటం వంటి అంశాలపై తాము ప్రశ్నించినా సరైన సమాధానం రాలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

అలాగే ఆర్ఎస్ఎస్ చీఫ్ డాక్టర్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మోహన్ భాగవత్ ఆలోచన ప్రకారం "ప్రపంచం నిజాన్ని చూడదు, అధికారాన్నే చూస్తుంది" అని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ భావజాలం ముమ్మాటికి ఆర్ఎస్ఎస్‌కు చెందినదేనని ఆయన స్పష్టం చేశారు. భారతదేశపు, హిందూ ధర్మం, ప్రతి మతం యొక్క సిద్ధాంతం ప్రకారం నిజమే అత్యంత ముఖ్యమైనది అని చెబుతున్నప్పటికీ, మోహన్ భాగవత్ మాత్రం నిజాన్ని అర్థం లేనిదిగా, అధికారాన్నే ముఖ్యమైనదిగా భావిస్తున్నారని రాహుల్ గాంధీ మండిపడ్డారు. అంతిమంగా, భారతదేశంలో నిజమే విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజాన్ని నిలబెట్టి, నిజాన్ని నమ్ముకునే తాము నరేంద్ర మోడీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని దేశం నుండి తప్పిస్తామని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు.

# ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు




తెలంగాణలో రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఓట్ల లెక్కింపుతో అభ్యర్థుల భవితవ్యం తేలుతోంది. వికారాబాద్ జిల్లా రాంపూర్ లో ఒక్క ఓటు తేడాతో విజయం వరించింది. ఇక్క కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన రమాదేవీ తన ప్రత్యర్థిపై ఒక్క ఓటు తేడాతో విజయం నమోదు చేసుకుంది. సాయంత్రం 4:21 గంటల వరకు వెలువడిన ఫలితాల ప్రకారం కాంగ్రెస్ మద్దతుదారులు 379, బీఆర్ఎస్ 96 బీజేపీ 29, ఇతరులు 124 స్థానాల్లో విజయం సాధించారు. కాగా ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కంటే ఇండిపెండెంట్ అభ్యర్థులు జోరు కొనసాగిస్తుండటం ఆసక్తికర పరిణామంగా మారింది.

# ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఎస్ఐఆర్.. బ్యాక్‌డోర్‌గా వాడుకోవాలని బీజేపీ కుటిల ప్రయత్నాలు: అఖిలేశ్‌యాదవ్

విజన్ ఇండియా సమ్మిట్ ద్వారా అందరికీ కలిసి పనిచేసే వేదికను అందించామని చెప్పారు. భారత్‌ను 'నియో ఇండియా'గా మార్చే లక్ష్యానికి ఈ కార్యక్రమం ఓ కీలక ముందడుగుగా నిలుస్తుందని తెలిపారు. ఏఐ వచ్చాక ఉద్యోగాల కల్పనలో గణనీయంగా మార్పులు వచ్చాయని, యువత కోసం కొత్త కోర్సులను అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఏఐ మానవ భావోద్వేగాలు, సంబంధాలను బలపరిచి, మానవ ఆలోచనలను సానుకూలంగా మార్చగలిగితే వివక్ష రూపుమాపే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ భారతాన్ని ఏఐతో ఎలా అనుసంధానం చేస్తామనేదే మన ముందు ఉన్న అతి పెద్ద సవాల్ అని అభిప్రాయపడ్డారు.

ప్రగతిశీల భారత్ లక్ష్యంగా 'విజన్ ఇండియా సమ్మిట్'

విజన్ ఇండియా సమ్మిట్ సిరీస్‌తో భారత ప్రగతిశీల, నిర్మాణాత్మక అభివృద్ధి ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని అఖిలేశ్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో నెగెటివిటీ తీవ్రస్థాయికి చేరిందని, కులం, మతం ఆధారంగా ప్రజలను వేధించడం సరికాదని బీజేపీపై మండిపడ్డారు. ఏఐ సాంకేతికత మంచి మార్గాన్ని నిర్దేశించేలా ఉండాలని ఆకాంక్షించారు. ఏఐ దుర్వినియోగం నుంచి ఎలా బయట పడాలో చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాంకేతికత కారణంగా పాస్‌వర్డ్‌లకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తంచేశారు.

యూపీలాంటి పెద్ద రాష్ట్రంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సామాన్యులతోపాటు, ఐఏఎస్, జడ్జీలు, బడా వ్యాపారవేత్తలు సైతం సైబర్ నేరస్తుల బాధితులే అని తెలిపారు. డీప్ ఫేక్, ఏఐ జనరేటివ్ వీడియోల దుర్వినియోగంతో వ్యక్తుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. యూపీలో అధికారంలోకి వచ్చాక ఏఐని వినియోగించుకుని ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడతామని స్పష్టం చేశారు. బీహార్ ఫలితాల తర్వాత కూడా ఇండి కూటమిలో కొనసాగుతారా..? అన్న ప్రశ్నకు బీహార్‌లో తాము ఆశించిన మేరకు ఫలితాలు రాలేదని, అయినా.. ఇండి కూటమిలో తాము కొనసాగుతామని అఖిలేశ్ స్పష్టంచేశారు.

# నేను కేబినెట్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. ఎట్టకేలకు తేల్చేసిన టీపీసీసీ చీఫ్

మొదటి పేజీ తరువాయి

కేబినెట్ ప్రక్షాళనపై తుది నిర్ణయం పార్టీ హైకమాండ్‌దేనని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. డీసీసీ పదవుల్లో బీసీలకు పార్టీలో ప్రాధాన్యం పెరిగిందన్నారు. తాను కేబినెట్‌లోకి వెళ్లనని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్‌తో పాటు ఎవరూ పోటీ పడని విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక బీఆర్ఎస్‌కు భవిష్యత్తే లేదని జోస్యం చెప్పారు. సోషల్ మీడియాను కేటీఆర్ మేనేజ్ చేస్తున్నారని.. తెలంగాణలో బీజేపీ ఎన్నటికీ అధికారంలోకి రాదన్నారు. బీఆర్ఎస్ పార్టీని నడిపించే సత్తా కేటీఆర్‌కు లేదని.. కేసీఆర్‌పై ప్రజలకు ఉన్న అభిమానం కేటీఆర్‌పై లేదన్నారు.

# రంగంలోకి కేసీఆర్.. ఈ నెల 19 బీఆర్ఎస్ఎల్పీ సమావేశం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చాలా తర్వాత రంగంలోకి దిగుతున్నారు. ఈ నెల 19న తెలంగాణ భవన్ లో జరిగే బీఆర్ఎస్ఎల్పీ సమావేశం లో కేసీఆర్ పాల్గొననున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశం డిసెంబర్ 19న మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానుంది. ఇందులో కృష్ణ, గోదావరి జలాలు, ప్రాజెక్టులపై కేసీఆర్ తమ పార్టీ నేతలతో చర్చించనున్నారు. అలాగే రైతుల నీటి హక్కులపై ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమైన నేపథ్యంలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ స్వయంగా సమావేశంలో పాల్గొనడం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా ఈ సమావేశానికి సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులోకి రావాల్సి ఉంది.

# సిడ్నీలో పహల్గామ్ తరహా ఉగ్రదాడి.. 10కి చేరిన మృతుల సంఖ్య

మొదటి పేజీ తరువాయి

స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం జరిగిన ఈ దారుణ సంఘటనలో కనీసం 10 మంది మరణించినట్లు న్యూ సౌత్ వేల్స్ అంబులెన్స్ సర్వీస్ ప్రాథమికంగా వెల్లడించింది. మృతుల సంఖ్యపై పోలీసులు కూడా బహుళ మరణాలను ధృవీకరించారు. అలాగే డజన్ల కొద్దీ పర్యాటకులు, స్థానికులు గాయపడినట్లు సమాచారం. ఈ సంఘటన జరిన సమయంలో, ఆ ప్రాంతంలోని బాండీ పార్క్ ప్లేగ్రౌండ్‌లో హనుక్కా పండుగ మొదటి రోజు కార్యక్రమం జరగాల్సి ఉంది. ఈ ఊహించని దాడితో ఆ ప్రాంతమంతా భయభ్రాంతులకు లోనైంది.

సంఘటన జరిగిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఆపరేషన్ ప్రారంభించారు. ఈ కాల్పులకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో క్రియాశీల ముప్పు లేదని పోలీసులు ప్రకటించినప్పటికీ, భద్రతా కారణాల దృష్ట్యా ప్రజలు ఆ ప్రాంతానికి రాకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కాల్పుల వెనుక ఉన్న ఉద్దేశాలు, నిందితుల పూర్తి వివరాలు మరియు మరణించిన వారి సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఈ ఘటన సిడ్నీ నగరంలో తీవ్ర విషాదాన్ని, ఆందోళనను నింపింది.

# పంచాయతీ ఎన్నికల వేళ షాకింగ్ ఘటన.. అభ్యర్థుల గుర్తులతో క్షుద్ర పూజలు

మొదటి పేజీ తరువాయి

కానీ, ఖమ్మం జిల్లా రూరల్ మండల పరిధిలోని గోళ్లపాడు గ్రామంలో మాత్రం ముచ్చట రొటీన్ భిన్నంగా ఉందండోయ్. అసలు విషయం తెలిస్తే మైండ్ బ్లాంక్ అయిపోద్ది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన రవి అనే అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే, రవితో పాటు పోటీలో ఉన్న ఇతరులు ఎలాగైనా ఓడిపోవాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చేసిన పని ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఏకంగా గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో రవితో మరికొందరికి కేటాయించిన బ్యాలెట్ పేపర్‌లోని గుర్తులకు క్షుద్రపూజలు చేశారు. ప్రస్తుతం ఈ విషయం కాస్త ఖమ్మం రూరల్ మండల వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఆ చిత్రం చూసిన జనం ఎన్నికల్లో గెలవాలంటే ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ఉండాలి కానీ.. ఇలా క్షుద్రపూజలు చేయడం ఏంటని మండిపడుతున్నారు. అయితే, ఎన్నికల సమయంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం గోళ్లపాడు గ్రామస్తులలో ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలోనే ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అధికారులు, పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

# పంచాయతీ ఎన్నికల వేళ బిగ్ ట్విస్ట్.. సెల్ టవర్ ఎక్కిన సర్పంచ్ అభ్యర్థి

రాష్ట్రంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మెదక్ జిల్లా చేగుంట మండలం నార్సింగి పరిధిలోని పెద్ద తండా లో ఓ సర్పంచ్ అభ్యర్థి సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. గ్రామంలో ప్రత్యర్థి ఓటుకు రూ.2 వేలు చొప్పున డబ్బులు పంపిణీ చేశారని, తనను ఓడించేందుకు కుట్రలు పన్నారని ఆరోపిస్తూ అభ్యర్థి సెల్ టవర్ పైకి ఎక్కి ఆందోళనకు దిగారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటినా స్పాట్‌కు చేరుకుని అభ్యర్థిని బుజ్జగించి కిందకు దించే ప్రయత్నం చేశారు. ప్రత్యర్థులు డబ్బులు పంచి ఓట్లు కొనుగోలు చేశారని, అక్రమాలకు పాల్పడ్డారని సదరు అభ్యర్థి తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాను చేసిన ఆరోపణలపై వెంటనే ఎన్నికల అధికారులతో పాటు పోలీసులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాడు. ఈ హఠాత్పరిణామంతో పెద్ద తండాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# అగ్ని ప్రమాద ఘటనలో మూడేళ్ల బాలుడు మృతి..

బబ్లూ (3) గత 6 రోజుల క్రితం ప్రమాదవశాత్తు పోయి మీద నుండి వేడి నీరు బాబు మీద పడి 50% బాడీ కాలింది. దీంతో వెంటనే బబ్లూను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నేడు బాబు చికిత్స పొందుతూ మరణించాడు. కుటుంబసభ్యుల ఆర్తనాదాలు చూసిన గ్రామస్థులు కన్నీటిపర్యంతం అయ్యారు. తుప్పత్రల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా దయచేసి చిన్న పిల్లల పట్ల చాలా అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని ప్రతిఒక్కరూ విజ్ఞప్తి చేస్తున్నారు.

# మోడీని గద్దె దింపేందుకే "వోట్ చోరీ" ఆరోపణ : బీజేపీ




కాంగ్రెస్ పార్టీ చేపట్టిన వోట్ చోరీ ధర్నాపై బీజేపీ మండిపడింది. ప్రధాని నరేంద్ర మోడీని పదవి నుంచి దింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ బురద జల్లుతోందని భాజపా ఆరోపించింది. వోట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో కాంగ్రెస్ నిర్వహించిన మెగా ర్యాలీలో కార్యకర్తలు ప్రధాని మోదీపై చేసిన వివాదాస్పద నినాదాలే ఇందుకు నిదర్శనమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా వ్యాఖ్యానించారు. ఈ ర్యాలీ సర్ కు వ్యతిరేకంగా కాదని, అసలు ఎజెండా ప్రధాని మోడీని పదవి నుంచి తొలగించడమేనని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఇప్పటివరకు వందలసార్లు ప్రధానిపై విమర్శలు చేశారని, ఇకపై వారు చేసే తప్పులను ప్రజలు క్షమించరని అన్నారు. మోడీపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేసినంత కాలం కాంగ్రెస్ ను సహించరని అన్నారు.

# తెల్లారితే పోలింగ్.. సర్పంచ్ అభ్యర్థి భర్త అదృశ్యం.. పోలింగ్ చివర్లో ప్రత్యక్షం

మొదటి పేజీ తరువాయి

ఓటర్ల వద్దకు మేము వెళ్తే మీలాంటి హత్యా రాజకీయాలు చేసే వారు తమకు వద్దంటూ మొఖం ముందే చెప్పేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 75 శాతం పోలింగ్ పూర్తయ్యాక ఆయన ఎలాంటి గాయాలు లేకుండా క్షేమంగా వచ్చారని అందువల్ల ఇక్కడ రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

పోలీసు వాదన ఇది:

జనార్ధన్ రెడ్డి అదృశ్యంపై పోలీసు మరో వాదన చెప్పారు. గత రాత్రి జనార్ధన్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తుండగా పోలీసులు వస్తున్నారనే భయంతో గ్రామం నుంచి పారిపోయారని ఈక్రమంలో వరిపొలాల్లో పరిగెత్తుతూ పడిపోయారని చెప్పారు. గాయాలతో ఎక్కడికి కదలలేక అక్కడే ఉండిపోయారని చెప్పారు. ఉదయం డ్రోన్ల సాయంతో వెతికించే క్రమంలో ఆయన ఆచూకి కనుకొన్నామని చెప్పారు. ఈ ఘటనతో గ్రామంలో హైడ్రామా నెలకొంది.

# బాండీ బీచ్‌లో పర్యాటకులపై దుండగులు కాల్పులు.. 10 మంది దుర్మరణం

మొదటి పేజీ తరువాయి

బాండీ బీచ్‌లో జరుగుతున్న ఒక ఈవెంట్‌ను లక్ష్యంగా చేసుకొని దుండగులు దాడి చేశారు. కాల్పుల్లో 10 మంది మృతి చెందినట్లు ఆస్ట్రేలియా పత్రికలు పేర్కొన్నాయి. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా దళాలు దుండగులపై కాల్పులు జరపగా ఒకడు మరణించినట్లు తెలిపాయి. మరొకడిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించాయి. కాల్పుల్లో గాయపడిన వారిని కాపాడేందుకు హెలికాప్టర్లు, 30 అంబులెన్స్‌లు ఘటనా స్థలానికి చేరుకొన్నాయని చెప్పారు.

# రంగయ్యపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అవకతవకలు.. రీ కౌంటింగ్ జరపకుండానే విజేతల ప్రకటన

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్‌లో అవకతవకలు జరిగాయని సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసిన ఎలబోయిన రోజా ఆరోపించారు. ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రంగయ్యపల్లి గ్రామానికి సర్పంచ్ స్థానాన్ని జనరల్ మహిళకు కేటాయించారన్నారు. గ్రామంలో 1554 మంది ఓటర్లు ఉండగా 1210 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈనెల 11వ తేదీన జరిగిన పోలింగ్ అనంతరం కౌంటింగ్ జరిగింది. కౌంటింగ్ కేంద్రంలో ఎవరైనా ఒకరే అభ్యర్థి లేదా ఏజెంట్ మాత్రమే ఉండాలని ఆర్వో చెప్పినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రంలో పలుమార్లు కరెంటు పోయిందని, ఆ క్రమంలోనే అవకతవకలు జరిగి ఉంటాయని అనుమానం వ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన రేణుక - 9, ఎలబోయిన రోజా - 565, దాసరి శ్రీలత - 6, మండల రజిత - 602, యామ స్వరూప - 2, తిరస్కరణ - 17, నోటా -9 ఓట్లు వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాల్లో గోల్ మాల్ జరిగి ఉంటుందని, తిరిగి రీకౌంటింగ్ చేయాలని ఆర్వో ను మా ఏజెంట్ కోరగా, మీరు ఏజెంట్ అని, అభ్యర్థి చెబితే రీ కౌంటింగ్ చేస్తామని ఆర్వో బదులిచ్చినట్లు తెలిపారు.

దీంతో మా కౌంటింగ్ ఏజెంట్ తనను తీసుకువచ్చే లోపే ఎన్నికల ఫలితాలు వెల్లడించారని ఆవేదన వ్యక్తం చేశారు. రీ కౌంటింగ్ జరపాలని తాము డిమాండ్ చేయగా ఆర్వో, ఎంపీడీవో కోర్టులో చూసుకోవాలని సలహా ఇవ్వడం వెనుక అనుమానాలు మరింత బలాన్ని చేకూరుస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోలైన ఓట్లను రీకౌంటింగ్ జరపాలని, కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంబాద్ వాసులు షేక్ మౌలానా, సహద్దుల్లా, లాలు, రహీమా, కరీంబీ, రంజాన్ బీ, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచు కారణంగా కాలువలో పడిన కారు.. ఉపాధ్యాయ దంపతులు మృతి

దట్టమైన పొగమంచు కారణంగా కాలువలో కారు పడింది. అందులో ప్రయాణించిన ఉపాధ్యాయులైన దంపతులు మరణించారు. టీచర్ అయిన మహిళ ఎన్నికల విధుల కోసం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మాన్సా జిల్లాకు చెందిన జస్ కరణ్ సింగ్ ఇంగ్లీష్ టీచర్. ఆయనతో పాటు భార్య కమల్‌జీత్ కౌర్ కూడా మోగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

కాగా, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం సంగత్‌పురా గ్రామంలోని పోలింగ్ బూత్‌లో ఎన్నికల విధులకు భార్య కమల్‌జీత్ కౌర్‌ను జస్ కరణ్ సింగ్ కారులో తీసుకెళ్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా వారి కారు అదుపుతప్పింది. రోడ్డు పక్కనున్న కాలువలోకి అది దూసుకెళ్లింది. కాలువలో బోల్తా పడిన కారులో చిక్కుకున్న టీచర్ దంపతులు ఈ ప్రమాదంలో మరణించారు.

మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలువలో పడిన కారు నుంచి ఉపాధ్యాయ దంపతుల మృతదేహాలను బయటకు తీశారు. పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రయాణీకులకు రైల్వే గుడ్ న్యూస్.. సంక్రాంతికి భారీగా ప్రత్యేక రైళ్లు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణికుల రద్దీ పెరుగుతుండడంతో ప్రత్యేక రైళ్లను నడుపుతున్నామని దక్షిణ మధ్య రైల్వే శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రతి ఏడు సంక్రాంతికి ఎంతో మంది హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. వారి కోసమే రైల్వే ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్లు తెలిపింది. అయితే ఇప్పటికే కొన్ని రైళ్లను ప్రకటించింది. దానితో పాటు తాజాగా మరో 41 స్పెషల్ రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.

అయితే.. ఈ స్పెషల్ ట్రైన్స్ జనవరి 8 నుంచి 20 వరకు అందుబాటులో ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 14వ తేదీ నుంచే రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి అందుబాటులో ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు. ముందుగానే టికెట్ లు బుక్ చేసుకోవడం చాలా మంచిదని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

# ఆ భూమిని బదిలీ చేయొద్దు

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్‌లోని 859, 860 సర్వే నంబర్లలోని విలువైన 4 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు బదిలీ చేయరాదని హైకోర్టు ప్రభుత్వానికి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో హాస్టళ్లు, పాఠశాల భవనాలు, ఆట స్థలాలు, ఇతర సౌకర్యాల ఏర్పాటు కోసం ఆ భూమిని వినియోగించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, మోతూర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించింది. ఆ భూమి ఆక్రమణకు గురికాకుండా నిరోధించేందుకు కంచె నిర్మించాలని స్పష్టం చేసింది.

వివరాల్లోకి వెళ్తే.. మినీ స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం కోసం ఏ రవికుమార్, మరొకరు 6 ఎకరాలను విరాళంగా ఇచ్చారు. అందులోని 2 ఎకరాల్లో కస్తూర్బా పాఠశాల భవనాన్ని నిర్మించారు. మిగిలిన నాలుగు ఎకరాలను తమకు అప్పగించాలని వారు దాఖలు చేసిన పిటిషన్‌కు అనుకూలంగా సింగిల్ జడ్జి తీర్పు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ ప్రభుత్వం అప్పీలు దాఖలు చేసింది. దీనితోపాటు ఇదే అంశంపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ జరిపి, సింగిల్ జడ్జి ఉత్తర్వులను రద్దు చేసింది.

## శ్రీ సరస్వతి విద్య మందిర్ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం



ఇది కద నిజం: విద్యార్థులకు దేశ భక్తి, సంస్కృతి సంప్రయదాయాలతో కూడిన విద్యను అందించడంలో శ్రీ సరస్వతి విద్య మందిర్లు ముందునాయని మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. కందికల్ గెట్ చిత్రగుప్త దేవాలయం వద్ద గల శ్రీ సరస్వతి విద్య మందిర్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల, హితైషుల మహా సమ్మేళనం నిర్వహించారు.

మాట్లాడుతూ 1952లో నానాజీ దేశముఖ్ ఆధ్వర్యంలో గోరక్పురీర్లో తొలి పాఠశాల ప్రారంభమైయ్యిందన్నారు. గత 73 ఏళ్ళుగా సరస్వతీ విద్యా మందిరాలు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యనిందిస్తున్నాయాన్నరు. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు తమ పాత్రను పోషించటం హర్షణీయమన్నారు. మంచి ఆలోచనలతో ముందుకు వెళుతున్న నిర్వాహకులకు మరింత సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో బాలాక్సి ఫార్మాసూటికల్ లిమిటెడ్ ఎండీ మీనోషి మహేశ్వరి, విద్యాభారతి క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్రెడ్డి, శ్రీ సరస్వతీ విద్యా పీఠం తెలంగాణ ప్రాంత సంఘటనా కార్యదర్శి వతకమూరి శ్రీనివాస్, తెలంగాణ పూర్వ విద్యార్థి పరిషత్ ప్రాంత కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. అనంతరం పూర్వ ఆచార్యులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కొక్కొండ ఆశీష్, కోశాధికారి చేగూరి పరమేష్, పాఠశాల సమితి అధ్యక్షులు కటకం ప్రసన్నకుమార్, ప్రబంధకారిణి అధ్యక్షులు రవి నారాయణ ధరక్, ప్రధానాచార్యులు ఎన్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంఐఎం రాజకీయ కుట్రలను తిప్పికొడతాం

## సులిగే వెంకటేష్, అత్తాపూర్ బీజేపీ ప్రెసిడెంట్



ఇది కద నిజం, రాజేంద్రనగర్: అత్తాపూర్ డివిజన్ డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా సులేమాన్ నగర్ డివిజన్లోని మిలారం ట్యాంక్ సెట్విన్ కాలనీని అత్తాపూర్ డివిజన్లో కలపాలని తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ బీజేపీ అత్తాపూర్ డివిజన్ నాయకులు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ చర్య వెనుక ఎంఐఎం రాజకీయ కుట్ర ఉందని, అత్తాపూర్ డివిజన్ను కైవసం చేసుకునే ఉద్దేశంతోనే ఈ మార్పులు చేస్తున్నారని వారు ఆరోపించారు.

ఈ సందర్భంగా అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ మాట్లాడుతూ, డీలిమిటేషన్ పేరుతో మిలారం ట్యాంక్ సెట్విన్ కాలనీని అత్తాపూర్ డివిజన్లో కలపడం అనేది ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. ఇది పూర్తిగా ఎంఐఎం రాజకీయ ప్రయోజనాల కోసమే తీసుకున్న నిర్ణయమని, అత్తాపూర్ డివిజన్ను వారి చేతుల్లోకి అప్పగించేందుకు కుట్ర పన్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అత్తాపూర్ డివిజన్ను ఏఎంఐఎం చేతిలోకి వెళ్లనివ్వమని స్పష్టం చేశారు. ఈ డీలిమిటేషన్ వల్ల అత్తాపూర్ డివిజన్ ప్రజల హక్కులు, అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయని వెంకటేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలో తీసుకోకుండా, రాజకీయ లబ్ధి కోసమే సరిహద్దుల మార్పులు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని మిలారం ట్యాంక్ సెట్విన్ కాలనీని అత్తాపూర్ డివిజన్లో కలపవద్దని అధికారులను సులిగే వెంకటేష్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, కార్యదర్శి విజయ స్వామి, సీనియర్ నాయకులు శశికాంత్ శర్మ, బంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్కు సహకరించాలి

### తీగుల్ల పద్మారావు గౌడ్ పిలుపు



ఇది కద నిజం, సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 15వ తేదీ నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్స్ (BLOలు) ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను చేపట్టనున్నట్లు సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, అన్ని పోలింగ్ బూత్ల ప్రతినిధులకు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ రివిజన్ ప్రక్రియలో స్థానికేతర ఓట్ల గుర్తింపు, అర్హులైన ఓటర్ల పేర్ల పరిశీలన వంటి కీలక అంశాలు చేపడతారని తెలిపారు. అర్హులైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగిపోకుండా పోలింగ్ బూత్ కమిటీలు జాగ్రత్త వహించాలని, తమ తమ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన కోరారు.

బ్లోల పనితీరుకు పూర్తిస్థాయిలో సహకరిస్తూ ఓటర్ లిస్టు సవ్యంగా రూపుదిద్దుకునేలా బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని తీగుల్ల పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైతే సితాఫలమండీలోని పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విజయవంతంగా పూర్తయ్యేలా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరూ సమిష్టిగా సహకరించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## బిసి బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాల్సిందే!

బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాల్సిందే!
సాయి ఈశ్వర చారి కుటుంబానికి రూ. 2 కోట్ల పరిహారం ఇవ్వాలి
చేరాల వంశీ
(బీసీ విద్యార్థి జేఏసీ)



ఇది కద నిజం, కరీంనగర్ : బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదని బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ స్పష్టం చేశారు. కరీంనగర్లో వివిధ విద్యార్థి సంఘాలతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

బీసీ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వర చారి కుటుంబానికి తక్షణమే రూ.2 కోట్ల పరిహారం, ఒక ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అమరుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీసీ సంఘాలు పోరాటాన్ని కొనసాగిస్తాయని తెలిపారు.

రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి, రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చాలని గట్టిగా కోరారు. కేంద్రం ఈ విషయంలో విఫలమైతే, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అయినా పార్లమెంట్లో ప్రైవేట్ బిల్లుగా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో విడుదలయ్యే అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే పోస్టులు కేటాయించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు తమ పదవులకు రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని, ఆలస్యం చేస్తే పేద విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో టీవీయూవి, టీవీఎస్, టీఎస్పీ, బీసీ విద్యార్థి సంఘం, టీపీవీఎస్, బీసీ ఏఎస్ఎఫ్ సంఘాల నాయకులు అన్వేష్, విష్ణు, రవి వర్మ, స్వామి, రాజు, నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దూద్ బౌలిలో శ్రీ పైనీరుముత్యాలమ్మ దేవాలయ 3వ వార్షిక మహోత్సవం



ఇది కదా నిజం, దూద్ బౌలి: దూద్ బౌలిలోని శ్రీ పైనీరుముత్యాలమ్మ దేవాలయంలో 3వ వార్షిక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి మహా అలంకరణ చేపట్టి, అభిషేకం నిర్వహించారు. మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించగా, అనంతరం మహా హారతి వైభవంగా సాగింది. కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.

ఈ మహోత్సవ కార్యక్రమంలో పైనీరుముత్యాలమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దొరేటి ఆనంద్ గుప్త, అధ్యక్షులు కట్టా వెంకటాచలం ముదిరాజ్, ఉపాధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహారావు ముదిరాజ్, కోశాధికారి బుస్సా సంతోష్ కుమార్ గుప్తా, ఆలయ కమిటీ ప్రతినిధులు రాజు లతో పాటు వాసవి భవనం ట్రస్ట్ ప్రతినిధులు నాగమల్ల సాంబయ్య, కూన లక్ష్మణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.




## పులుమామిడి గ్రామ 3వ వార్డు అభ్యర్థి

### నాగిరెడ్డి ఘన విజయం



ఇది కద నిజం, పులుమామిడి: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పులుమామిడి గ్రామ 3వ వార్డు నుంచి పోటీ చేసిన నాగిరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రజల మద్దతుతో విజయం సాధించిన నాగిరెడ్డి గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములుగా ప్రజలతో కలిసి పనిచేస్తానని నాగిరెడ్డి తెలిపారు.

## పులుమామిడి గ్రామ నూతన సర్పంచ్గా

### దాన నర్సింలు



ఇది కద నిజం, పులుమామిడి: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పులుమామిడి గ్రామ నూతన సర్పంచ్గా దాన నర్సింలు ఎన్నికయ్యారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఈ బాధ్యత తనకు దక్కిందని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఓటుతో గెలిపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా దాన నర్సింలు మాట్లాడుతూ, పులుమామిడి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని, గ్రామ పాలనలో పారదర్శకత, ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతానని, మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తానని ఆయన తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సహకారంతో పులుమామిడిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు.

దాన నర్సింలు ఎన్నికపై గ్రామంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. మద్దతుదారులు, అభిమానులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## కే. కేశవ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



ఇది కద నిజం,ఆల్విన్ కాలనీ: తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారులలో ఒకరైన కే. కేశవ్ రావు జన్మదిన సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కే. కేశవ్ రావుకు శాలువా కప్పి, బొకే అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వాలకు విలువైన సలహాలు, సూచనలు అందిస్తున్న కే. కేశవ్ రావు సేవలు అభినందనీయమని అన్నారు.

తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కే. కేశవ్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు.

Registered No : APTEL/25/A0818
# ఇది కద నిజం
సోమవారం 15-12-2025

## ఏనుగు రాములు మృతదేహానికి, నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ నాయకులు తోట రామారావు



ఇది కద నిజం, ఖమ్మం, ఖమ్మం నగరంలోని నాలుగవ తరగతి ఉద్యోగులకాలనీ (కరుణగిరి) ప్రాంతంలో నివాసముంటున్న యువ నాయకుడు ఏనుగు మహేష్ తండ్రి ఏనుగు రాములు ఆదివారం ఉదయం మృతి చెందారు. వారి మృతి వార్త తెలిసిన వెంటనే బి.ఆర్.ఎస్ నాయకులు తోట రామారావు వారి ఇంటి వద్దకు వెళ్లి, ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, రాములు తో గత కొన్ని సంవత్సరాల నుంచి వారికి ఉన్న, ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేస్తూ వారి, మరణ వార్త చాలా బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కలిపిస్తూ, మృతుని పార్టీవ దేహం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం దహన సంస్కరణ నిమిత్తం తనకున్న ఆత్మీయ అనుబంధంతో 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో వంగాల వెంకట్ చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్ ,కాటన్ కొమరయ్య, నాగులు మరాఠీ, సిహెచ్ వీరభద్రం, లింగారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఐ కంచుకోట లో ఎగిరిన కాంగ్రెస్ జెండా ఫలించిన భూక్యా సురేష్ నాయక్ మంత్రం.



ఇది కద నిజం, ఖమ్మం, ఆదివారం ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామపంచాయతీ ఎన్నికలలో, కాంగ్రెస్ పార్టీ జయకేతానం ఎగరవేసింది. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి అదేశాలతో, ఖమ్మం క్యాంప్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, కస్నా తండా ఎన్నికల ప్రచార ఇంచార్జి గా, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ని నియమించారు. సురేష్ నాయక్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా మరియు వార్డ్ మెంబెర్ అభ్యర్థులు విజయం కోసం గడప, గడపకి వెళ్లి, అహర్నిశలు శ్రమించి పార్టీ ని, విజయ తీరానికి తీసుకు వెళ్లి సి.పి.ఐ పార్టీ కంచుకోటాలో కాంగ్రెస్ జెండా ని ఎగరవేశారు. ఈ పోరు లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా 286 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందారు. సి.పి.ఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీల వార్డ్ మెంబర్స్ వరసగా సిపిఎం 1,2, కాంగ్రెస్ 4,5,జనసేన 8వ వార్డులు గెలుచుకోగా, సి.పి.ఐ, బి. ఆర్.ఎస్ పొత్తులో సి.పి.ఐ, అభ్యర్థి 7 వ వార్డు సి.పి.ఐ, పార్టీ కి చెందిన వార్డ్ మెంబెర్స్ 3, 6 వార్డులు గెలుచుకున్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటిన మోర్తాల చందర్రావు వంజరపల్లిలో ఘన విజయం



ఇది కద నిజం, సంగెం, 14 మండల కేంద్రంలోని వంజరపల్లి గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో మోర్తాల చందర్రావు ఘన విజయం సాధించి తన సత్తాను చాటారు. ప్రజల విశ్వాసాన్ని సంపూర్ణంగా గెలుచుకున్న ఆయనకు గ్రామస్థుల నుంచి విస్తృత మద్దతు లభించింది. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ముందుకు సాగుతానని చందర్రావు ఈ సందర్భంగా తెలిపారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు చందర్రావు బరిలో ఉండి విజయం సాధించారు, ఈ సందర్భంగా చందర్రావు మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పరిశుభ్రత వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. చందర్రావు విజయం వంజరపల్లి గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ యొక్క విజయోత్సవ సభలో గోనె కుమారస్వామి, కుస సంపత్, పెంతల రాజు, మోర్తాల రవి, ఎరుకల జైపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కౌడగాని సారంగం, కౌడగాని చిన్న శంకర్రావు, ఎర్ర రాఘవులు, ఎరుకల బొందిరెడ్డి,బోరగాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పుగల్లు గ్రామ సర్పంచ్ కోడారి సాంబరాజు



ఇది కద నిజం, జాఫర్ఘడ్, ఉప్పుగల్ గ్రామం లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ కోడారి సాంబరాజు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ యట మధు తో పాటు ఎన్నికలలో గెలుపొందిన వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామం లోని నాయకులు కార్యకర్తలు అన్ని కుల సంఘాలు పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొనారు.

## నూతన వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన ఫ్రెండ్స్ ని ఘనంగా సన్మానించారు

### పదవ తరగతి 2009-2010 బ్యాచ్

ఇది కద నిజం, కేసముద్రం: కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో ఈ సంవత్సరం స్థానిక ఎన్నికల్లో వార్డ్ మెంబర్లు గెలుపొందిన 2009-2010 బ్యాచ్ నలమాస సందీప్, బోళ్ల రమేష్ గ్రామంలో జరిగేటటువంటి అభివృద్ధిలో భాగంగా పేద బడుగు బలహీన వర్గాల అందరికీ మనం కృషి చేయాలని ఫ్రెండ్స్ అందరు కోరారు జరగబోయే గ్రామంలో ఎటువంటి కార్యక్రమం ఉన్న మన ఫ్రెండ్స్ యొక్క అండదండలు గ్రామానికి ఎల్లవేళలా ఉంటాయని తెలియపరిచారు ఫ్రెండ్స్ చిన్న సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు గిరగాని శ్యామ్ గౌడ్ నదునూరి మురళి మునికుంట్ల సాయి గంధసిరి నరేష్ అమరాజు రాజేష్ అమరాజు శ్రీకాంత్ మాలోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రశాంతంగా ముగిసిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్. కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు పక్రియ, గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు-పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఇది కద నిజం, ఖమ్మం, జిల్లాలో జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు, తీర్థాల, గోళ్ళపాడు, ముదిగొండ, నేలకొడపల్లి, ముజ్జిగుడెం, రాజేశ్వరపురం, కూసుమంచి, జల్లేపల్లి, దమ్మాయిగూడెం, తిరుమలాయపాలెం గ్రామాలను సందర్శించిన, పోలీస్ కమిషనర్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీంచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును



వినియోగించుకున్నారని, పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు, ఎన్నికల అధికారులు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు, గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను,ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మీదికొండ గ్రామ బీఆర్ఎస్ నాయకులు



జూ స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలోని మీదికొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను,ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మీదికొండ గ్రామ మూడో వార్డు మెంబర్‌గా నూతనంగా ఎన్నుకోబడిన శాగా రమేష్ తో పాటు ఎనిమిదిదోవ వార్డు మెంబర్ జోగు వినయ్ కుమార్ ని వారు అభినందించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని శాగా రమేష్ ఈ సందర్భంగా తెలిపారు.నాయకులు గ్రామంలోని మౌలిక వసతులు,ప్రజా సమస్యలపై చర్చించి,వాటి పరిష్కారానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు దీటుగా దూసుకుపోతున్న బీసీ స్వతంత్ర అభ్యర్థి బండి విజయ



ఇది కద నిజం, చెన్నారావుపేట: వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం బలపరిచిన బీసీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి విజయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నాయకత్వంలో ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలకు దీటుగా దూసుకొని పోతుందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి బండి విజయ విలేకరులతో మాట్లాడుతూ ఆశయంతో వస్తున్న ఆశీర్వాదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని నేను మీ ముందుకు చెన్నారావుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్న కావున చెన్నారావుపేట గ్రామపంచాయతీ ప్రజలకు విజ్ఞప్తి మీరు నన్ను ఆశీర్వాదిచి లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మన గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా గెలిపించిన తదుపరి మన గ్రామంలో ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య సమస్యలు గుర్తించి వారికి గ్రామపంచాయతీలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు నిర్వహించడంతోపాటు మహిళలకు జీవన ఉపాధి కల్పిస్తానన్నారు. అంతేకాకుండా మన గ్రామంలో ఇటీవల దొంగలు పడటం జరిగింది కావున ప్రతి వార్డుకి వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని అదేవిధంగా గ్రామంలో ప్రతి వార్డుకు విద్యుత్ దీపాలు వెలిగింప చేస్తానని మురికి కాలువల పరిశుభ్రతలో చొరవ చూపుతానని రోడ్డు లేని వార్డులకు సిసి రోడ్లు వేయిస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు. ముఖ్యంగా గ్రామంలో కోతుల వల్ల గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున గ్రామంలో కోతుల బెడద లేకుండా నిర్మూలిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఐదవ నేషనల్ ఛాంపియన్షిప్ కరాటే పోటీలు చైర్మన్ కిన్నెర రవి




ఇది కద నిజం, కుత్బుల్లాపూర్: సూరారం 129 డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ ఎం జె గార్డెన్ లో ద ఇంటర్నేషనల్ హుయాన్ చూంగ్ ఇండియా నేషనల్ ఓపెన్ కుంగ్ ఫు ,కరాటే, టెకవండో ఛాంపియన్షిప్ ఐదు రాష్ట్రాల నేషనల్ ఛాంపియన్ కరాటే పోటీలు మాస్టర్ కిన్నెర రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 130 డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాల్గొని వచ్చిన కరాటే పిల్లలకు ప్రైసులు గెలుపొందిన వారికి గోల్డ్ మెడల్ పత్రము లు వారికి ఇవ్వడం జరిగింది సెల్ఫ్ డిఫెన్స్ లో వారిని ఎవరైనా అనివార్య కారణాలవల్ల వారి మీదికి ఎవరైనా వచ్చి ఎదురు దాడి చేసిన ఎదిరించి వారిని ఎదుర్కొనే సాహసం తో కూడిన కరాటే అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆఫ్ చైర్మన్ సెల్ఫ్ డిఫెన్స్ మార్టల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ కిన్నెర రవి, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 130 డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, మాస్టర్ మురళీకృష్ణ రాజు, మూవీ ఆర్టిస్ట్ సంజయ్, మాస్టర్ శంకర్, ప్రసాద్, వినోద్, కుమార్, శ్రీనివాస్, ఇంకా పలు మాస్టర్లు కరాటే పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు నెంబర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



ఇది కద నిజం, వనపర్తి: స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ మొదటి విడతఎన్నికల్లో పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామ సర్పంచిగా పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుసి.పెంటన్న యాదవ్ 185 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. మోజర్ల గ్రామంలో జరిగిన ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా రాయి కంటి రాములు యాదవ్ ను, ఐదు మంది వార్డ్ నెంబర్లను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.గ్రామంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ప్రజా ప్రభుత్వ పథకాలను అందించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.మీగ్రామ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా,వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గడ్డం వినోద్,సీనియర్ నాయకులు మన్యం యాదవ్,సురేష్,ఎంట్ల రవి,బాల్ రాజు, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.